పెద్దగా చప్పుడు చేస్తూ బరువుగా తెరుచుకొన్న ఇనుప గేట్‌లోంచి బయటకు అడుగు పెడుతూ మరొక్కసారి వెనక్కి తిరిగి చూసింది సుజాత!

పట్టపగలు ఎండలో సున్నం వేసిన గోడలతో తళతళలాడుతోంది ఆస్పత్రి భవనం.

*ఆ ఆస్పత్రి కొందరికి మృత్యుగృహం, కొందరికి జీవన ప్రదాత-మరి తనకి!?*

# పోస్టుమస్ అవార్డ్

## అవధానుల విజయలక్ష్మి




పక్కనే నడుస్తున్న శేఖర్ వైపు చూసింది. ఎటో వున్నాయి చూపులు. కొండంత భారాన్ని మోస్తున్నట్లు వుంది మొహం!

"నువ్వు యింటి కెళ్తావా? నేను ఆఫీస్‌కి యిటునుంచే వెళ్ళిపోతాను" పది నిమిషాల నిశ్శబ్దం తర్వాత హఠాత్తుగా అడిగాడు శేఖర్.

ఉలిక్కిపడింది సుజాత. ఆస్పత్రినుంచి బయటకు వచ్చాక అతను మాట్లాడిన మొట్టమొదటి మాట:

"అలాగే" నిట్టూర్పు అణుచుకొంటూ అంది సుజాత.

"సాయంత్రం త్వరగా వచ్చేస్తాలే! అట్టే పనులు పెట్టుకోకుండా హాయిగా రెస్ట్ తీసుకో. తెలిసిందా!" సుజాత చేతిని నెమ్మదిగా నొక్కి వదిలేస్తూ అన్నాడు. నెమ్మదిగా ముందుకి సాగిపోతూ ఏదో గుర్తుకి వచ్చినట్లు వెనక్కి వచ్చాడు.

బ్రతికివుండగా మనసు తెలుసుకొని మసులుకోలేకపోతే తాము పోయాక తమ భర్తలనుభవించే వియోగ దుఃఖం ఎవరిక్కావాలి?

"అన్నట్లు.... నడిచి వెళ్ళకు. రిక్షాని పిలుస్తానుండు."

దారినపోతున్న రిక్షాని కేకేశాడు. రిక్షా ఎక్కి కూర్చొన్న సుజాత దీనంగా అతని మొహంలోకి చూసింది.

"పోనీ మీరూ ఇంటిదాకా రాకూడదూ!" అన్నమాట నోటిదాకా వచ్చి ఆగిపోయింది.

"ఆ డిపెండెన్సీ చూస్తేనే నాకు చికాకు" ఆ మాట ఇప్పుడు కూడా అతనంటే తను భరించలేదు. తనకి కళ్ళంట నీళ్ళొస్తాయి. అతని చిరాకు మరింత ఎక్కువౌతుంది.

రిక్షా సాగిపోతోంది నెమ్మదిగా.

ఈ రోజు అన్నీ కొత్తగానే కనిపిస్తున్నాయి.

ఏదో కొంప మునిగిపోతున్నట్లు హడావిడిగా పరిగెడుతున్న మనుష్యుల్ని చూస్తుంటే సుజాత పెదవులమీద చిన్న చిరునవ్వు మొలిచింది, జాలీ వేసింది.

"ఈ పరుగులన్నీ ఆగిపోయి కాలం స్తంభించిపోయి ఆ కాలంలో కరిగిపోయి యెక్కడా 'నేను' అన్నది మిగలకుండా పోయేరోజు ఒకటొస్తుందని వీళ్ళకి ఒక్కసారైనా అనిపించదా? తిండి....బట్ట.... నిద్ర....వ్యాపారం.... లాభాలు.... ఉద్యోగం.... ఫైళ్ళలోని అంకెలు.... ఆడదాని ఒంపు సొంపుల్లోని అందాలు....కామం.. వాంఛ.... ఇవన్నీ పక్కకి నెట్టేసి తమలోకి తాము ఒక్కసారైనా నగ్నంగా చూసుకోరా?"

ఐదు నిమిషాల్లో రిక్షా ఇంటిముందు ఆగింది. రిక్షావాడికి డబ్బులిచ్చేసి దిగి ఇంటి తలుపుతాళం తీసింది. వెలుగులోంచి వచ్చిన కళ్ళకి అంతా మసకమసగ్గా కనిపించాయి. కళ్ళు చీకటికి అలవాటు పడ్డాక చుట్టూ చూసింది. ఇల్లంతా అద్దంలా వుంది!

డ్రాయింగ్ రూమ్‌లో సోఫా కవర్లకి కుట్టిన ఎంబ్రాయిడరీ పువ్వులు, పడగ్గదిలోని మంచాలమీద పరిచిన శుభ్రమైన దుప్పట్లు, వంటింట్లో తళతళ్ళాడుతూ అందంగా పేర్చిన పాత్రసామాన్లు.. పెరట్లో ఎంతో శ్రద్ధతో పెంచిన రంగు రంగుల గులాబీ మొక్కలు అన్నీ తిరిగి చూసింది. చూస్తున్నకొద్దీ ఎంతో ఆశ్చర్యం! వీటన్నిటికోసం ఎంత తాపత్రయపడింది! ఎంత సమయం వెచ్చించింది! ఇప్పుడు వీటిని చూస్తుంటే ఏ భావమూ కలగడం లేదు! ఆ సమయం అంతా వృథాయేనా?

చెయ్యడానికి పనేంలేదు. ఇల్లంతా తిరిగి వచ్చాక అలసటగా కుర్చీలో కూలబడింది. తలుచుకొంటుంటే ఆశ్చర్యంగా వుంది. ఇన్నాళ్ళూ ఎవరి మరణవార్త విన్నా గుండె జల్లుమనేది. ఆ మృత్యువు నీడ తనమీదే ఎప్పుడైనా పడొచ్చన్న తలపుతో ఒళ్ళు జలదరించేది. కాని ఇప్పుడు? మరో మూడు నెలల్లో తను ఈ ప్రపంచాన్నే దాటిపోతుందని తెలిసినా అటువంటి భావం కలగడంలేదు! పైగా మనసంతా యెంతో తేలిగ్గా వుంది. బాధ్యతలన్నీ వొదుల్చుకొని రిటైర్ అవబోయే వుద్యోగి మనస్సులా వుంది. సెలవులకి మరో వూరికి వెళ్ళిపోయే చిన్నపిల్ల మనస్సులావుంది.

"ట్రింగ్........ట్రింగ్........"ఫోన్ మోగింది.

యాంత్రికంగా అందుకొంది సుజాత.

"హలో సుజాత స్పీకింగ్" ఆ క్షణంలో "మిసెస్ శేఖర్" అని చెప్పాలన్న విషయం మర్చిపోయింది.

"నేను సుజా! శేఖర్ని.... ఎలా వుంది ఒంట్లో?"




ఉబ్బస వ్యాధికి ఉత్తమ చికిత్స

ఫోన్ : 53737

గౌతమీ ప్రజా వైద్యశాల

డా॥ సుంకు బలరామ్, LAM & S (మదనపల్లె డాక్టర్)

(Physician & Surgeon Class "A" Medical Practitioner)

డా॥ జయసూర్య మార్గ్ రాయకోటి, హైదరాబాద్-1.

మా క్యాంపుల శిబిరములు

1వ తేదీ గుంటూరు : కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఉ. 8 గం. నుండి మ. 2 గం.

1వ తేదీ విజయవాడ : శ్రీ బృందావన్ లాడ్జిలో సా. 5 గం. నుండి రా. 8 గం.

2వ తేదీ గుడివాడ : జిల్లా పరిషత్ బంగళాలో ఉ. 8 గం. నుండి మ. 12 గం.

2వ తేదీ రాజమండ్రి : హోటల్ అప్సర సా 6 గం. నుండి రాత్రి 9 గం.

3వ తేదీ విశాఖపట్నం : హోటల్ మనోరమ ఉ. 10 గం. నుండి మ. 2 గం.

4వ తేదీ ఖమ్మం : మయూరా లాడ్జి ఉ. 8 గం. నుండి మ. 12 గం.

10వ తేదీ మరియు 25వ తేదీ | నర్సరావుపేట : శ్రీనివాసా లాడ్జి సా. 3 గం. నుండి రా. 6 గం.
చిలకలూరిపేట : గంగాభవన్ లాడ్జి రా. 7 గం. నుండి రా. 9 గం.

14వ తేదీ అనంతపురం : బృందావన్ లాడ్జి ఉ. 8 గం. నుండి మ. 12 గం.

15వ తేదీ తిరుపతి : హోటల్ విక్రం ఉ 8 గం. నుండి మ. 12 గం.

15వ తేదీ పలమనేరు : ఆర్ అండ్ బి ట్రావెలర్సు బంగళా సా. 4 గం. నుండి 6 గం.

గమనిక : పై తేదీలు మినహా మిగతా రోజులలో వ్యాధిగ్రస్తులు డాక్టరుగారిని హైదరాబాద్‌లో సంప్రదించవచ్చును.



చాలామందితో మైత్రివుంటే పత్రికల్లో పని చేయటం కష్టం. అందరితో పరిచయాన్ని పరిచయంగానే ఉంచగలిగితే పత్రికల్లో రాణించవచ్చు.

—లార్డ్ నార్త్ క్లిఫ్

*   *   *

ప్రపంచంలో చాలా అందమైనది స్వేచ్ఛా ప్రసంగం.

—డయోజీనస్

*   *   *

మృతినెరుంగని దేవతలకన్న నలుగురికి మేలు చేసెడి నరుడె మిన్న.

—గాలిబ్

*   *   *

మితిమీరిన ఆశావాదం పరిఢవిల్లిన చోటు ఉన్మాదుల నిలయంగా మారుతుంది.

—హేవ్‌లాక్ ఎల్లిస్

*   *   *

అనుకరణం ఎదుటివారిని కించపరుస్తుంది.

—బోవీ

*   *   *

అజ్ఞానం సైతం ఒక వరంలా భాసించే సమయాలు ఉన్నాయి-నిజంగానే.

—డికెన్స్

*   *   *

మన బాహ్య ప్రవృత్తులకు ప్రతిరూపాలు మన శత్రువులు.

—షేక్స్పియర్

*   *   *

స్నేహం చేసేందుకు మనిషిని ఎన్నుకున్నట్టే చదివేందుకు పుస్తకాన్ని ఎన్నుకోండి.

—రాస్కామన్

*   *   *

ఒక స్త్రీ గానీ, పురుషుడుగానీ ఎలా ప్రవర్తిస్తారో నిజంగా తెలిసేది పోట్లాట వచ్చినప్పుడే.

—బెర్నార్డ్ షా

సేకరణ :

ఎన్. నరసింహమూర్తి

"బాగానే ఉంది. అయినా అంత అర్జెంట్‌గా ఫోన్‌చేసి అడగవలసినంత అవసరమేమొచ్చింది సార్ ?" చిలిపిగా అడిగింది సుజాత.

అవతల్నించి తడబడుతూ సమాధానం వచ్చింది.

"ఆ ఏం లేదూ, ఎండలో ఒక్కర్తెనూ పంపించానుగా. ఈమధ్య వడదెబ్బలవీ ఎక్కువగా వున్నాయనీ."

"మరేం భయం లేదులెండి క్షేమంగా చేరుకున్నాను."

"ఓకే! ఫోన్ పెట్టేస్తున్నా" అవతలి నుంచి క్లిక్‌మంది.

మళ్ళా సోఫాలో కూలబడిన సుజాత మనస్సు హఠాత్తుగా బరువెక్కింది. తను పోయిన తర్వాత శేఖర్ మొహం!

ఊహించుకొంటుంటే మనసు అంతకంతకూ భారం అవుతోంది. కాని కన్నీళ్ళు రావడంలేదు. అతని వొళ్ళో తల పెట్టుకొని తనివితీరా యేడిస్తేకాని ఈ భారం తీరదు.

నిమిషాలు గంటలుగా మారిపోతున్నాయి.

సుజాత ఆ సోఫాలోంచి మాత్రం లేవలేదు.

అన్ని వస్తువులూ ఆకారం కోల్పోయాయి. ఆమె కళ్ళముందు ఒక్కటే కనిపిస్తోంది శేఖర్ మొహం!

'శేఖర్, శేఖర్, అలా చూడకు శేఖర్! నేను పోయిన తర్వాత ఎలా బతకాలని బాధపడుతున్నావా? నువ్వలా బాధపడితే నా మనసుకూడా శాంతి వుండదు. నేనెప్పుడూ నీ గుండెల్లోనే వుంటానుగా' అంటూ అతని చెంపల మీదనుంచి కారే కన్నీటిని తుడిచి, అతని ఒళ్ళో వాలి కన్నీరు కార్చి ఇద్దరి కన్నీళ్ళతో మనస్సులు స్వచ్ఛంగా కడిగేసుకోవాలి!

"టంగ్ టంగ్ టంగ్ టంగ్ టంగ్"

గడియారం అయిదు గంటలు కొట్టింది.


ఉలిక్కిపడింది సుజాత ! ఐదుగంటలు ఈ సోఫాలో కూర్చుందా తాను.

ఐదు గంటలు ! నిశ్చలంగా ఒకే చోట ఈ శరీరం! కాని ఈ శరీరమన్నదే లేకపోయిన తర్వాత కాలమన్నదే వుండదుగా! ఇక శేఖర్ వస్తాడు. అతన్ని యెలా యెదుర్కోవాలి! ఇన్నాళ్ళూ వేరు. ఇవాళ వేరు ! ఇంకో రెండు మూడు నెలల్లో తనీ ప్రపంచాన్నే దాటిపోతుందని అతనికీ తెలుసు. తనకీ తెలుసు! కాని తనకి తెలుసుననీ అతనికి తెలియదు. డాక్టరు అతనితో రహస్యంగా అంటున్న మాటలు తను తలుపు చాటునుంచి రహస్యంగా విన్నట్లు అతనికి తెలియదు !

తలుపు టకటక లాడింది.

అదిరే గుండెలతో తలుపు తీసింది.

ఎదురుగా శేఖర్! వేయి లంఖణాలు చేసినట్లుంది మొహం: అక్కడికక్కడే అతని తలని గుండెల కదుముకోవాలనిపించిందామెకి. కాని వీధి గుమ్మం! తొలగి దారి ఇచ్చింది. అతను ఆమెను దాటుకొంటూ వెళ్ళి సోఫాలో కూలబడ్డాడు. ఆమె వెళ్ళి అతనిపక్కనే తాకుతూ కూర్చొంది. అతను వంగి బూట్లు విప్పుకొంటున్నాడు. ఆ బూట్లు విప్పుకోడమే తన జీవితలక్ష్యం అన్నంత దీక్షగా ఆ పని చేస్తున్నాడు. ఆమె అతనికి మరింత దగ్గరగా జరిగింది. ఒంగి తనే రెండో బూటు విప్పేసి దూరంగా విసిరేసింది. అతని



మొహాన్ని దోసిట్లో పట్టుకొన్నట్లు రెండు చేతుల్తో పట్టుకొంది.

"కాఫీ యిస్తావా సుజా!" ఆ చేతుల్నించి మృదువుగా విడిపించుకొంటూ అన్నాడు.

దెబ్బతింది ఆమె మనస్సు. నెమ్మదిగా వంటింటివైపు నడిచింది.

రెండు నిమిషాల తర్వాత శేఖర్ కూడా వచ్చాడు.

"నువ్వు కూర్చో సుజా! ఇటువంటి పన్లు నేను చూసుకొంటాలే!" సుజాత చేతిలోని కాఫీపొడి డబ్బా అందుకొంటూ అన్నాడు.

శేఖర్ కాఫీ కలపడం పూర్తిచేసి రెండు కప్పుల్లో పోశాడు. సుజాత కొకటిచ్చి తానొకటి తీసుకొన్నాడు. మౌనంగా సిప్ చేస్తున్నాడు.

ఆమెకి అతనిమీద ప్రేమ పువ్వెత్తుగా లేస్తోంది. మనస్సులో కోటి భావాలు ఉరకలు వేస్తున్నాయి. కాని యెలా చెప్పాలి?!

"ఆఫీస్‌లో పనికిరోడు మీకీ వంటపని కూడా యికనించీ" సంభాషణకి నాందీ ప్రస్తావనగా అంది.

"ఫర్వా లేదు" ఒక్కమాటతో జవాబిచ్చాడు.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి

"అలా ఉన్నారేం ?" మృదువుగా అడిగింది.

"ఎలా ఉన్నాను ? బాగానే ఉన్నానుగా! ఆఫీస్‌లో కొంచెం పనెక్కువైంది అంతే" బలవంతంగా నవ్వుతూ జవాబిచ్చాడు.

మరో ఐదు నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. అతను కాఫీ తాగడం అయిపోయింది వెళ్ళి పేపర్ తెచ్చుకొని కూర్చొన్నాడు. దీక్షగా పేపర్ చదువుతున్న అతని ముఖంవైపే చూస్తోంది సుజాత. అతని మొహంవైపు చూస్తేనే తెలుస్తోంది ఆలోచనల్లోంచి పారిపోవానికి ఆ పేపర్ని శరణు జొచ్చాడని.

అతని మొహంవైపే చూస్తున్న సుజాత నిట్టూర్చింది.

మరాపుపెట్టే ఆలోచనల్లోంచి పారిపోవానికి అతనికి పేపర్ కావాలి. రేడియో కావాలి. సినిమా కావాలి. ఇవేవీ లేనప్పుడు ఆనందించే శారీరక సుఖం కావాలి. కాని ఈ శరీరం లోపలుండే మనస్సు అక్కర్లేదు. మనస్సు మనస్సుని యెలా ఓదార్చగలదో అతనికి తెలియదు.

ఇప్పుడే కాదు.ఎప్పుడూ ఎప్పుడూను :

పొద్దున నించి రాని కన్నీళ్ళు ఉబికి వస్తున్నాయి. బలవంతంగా ఆపుకుంటోంది. ఆ కన్నీటిని అతని గుండెల్లో తల దాచుకొని కారిస్తే ఎంత హాయిగా వుంటుంది. ఆ కన్నీటిని అతని చేత్తో తుడిస్తే మనస్సు ఎంత ప్రశాంతంగా వుంటుంది. కాని అలా ఎప్పుడూ జరగలేదు.

పెళ్ళి కాకముందు ఏడాదే. పెళ్ళయ్యాక మూడేళ్ళు ఎప్పుడూ జరగలేదు.

అతనికేదైనా మానసిక వేదన కలిగినప్పుడు చిన్నపిల్లాడిలా ఒళ్ళోకి తీసుకొని ఓదార్చాలనిపిస్తుంది. కాని అతనిక్కావలసింది ఆ విధమైన ఓదార్పుకాదు. తన శరీరపు ఆకర్షణ. చిలిపిమాటలు. అవి తను ఈయలేనినాడు అతని ఆవేదన కోపం ద్వారా వ్యక్తం అవుతుంది. ఆ కోపం తీర్చుకొనే సాధనంగా తను ఉపయోగపడుతుంది.

గంటసేపు పేపర్ చదువుకొన్న శేఖర్ పేపర్ పక్కన పడేశాడు.




ఏడ్పు నుండి ఉల్లాసానికి

పెరిగే పాపలకు అజీర్ణం చేయడమనేది సహజం మీపాపను అజీర్ణంనుండి ఉపశమనాన్ని కల్గించి ఉల్లాసంగా ఉంచేందుకు బయో - సాల్‌ను నమ్మండి. ఇంకేమాత్రం ఏడ్పువుండదు. బయో - సాల్‌కు కృతజ్ఞతలు చెప్పండి.

బయో-సాల్ ®

గ్రైప్ - మిక్చర్

మీ పాపలను సంతోషంగా మరియు ఉల్లాసంగా నుంచుతుంది.

J. & J. DeChane India

జె. & జె. డిషేన్
ల్యాబొరేటరీస్ (ప్రై.) లిమిటెడ్
హైదరాబాద్. ఇండియా

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ అపూర్వో భాతి భారత్యాః కావ్యామృత ఫలే రసః।
చర్వణే సర్వసామాన్యో స్వాదువిత్ కేవలం కవిః ॥

వాక్కు ద్వారా అమృతఫలమైన కావ్యరసం ఉద్భవించి అపూర్వమైన అనుభవమిస్తుంది. అయితే ఆ అనుభవం అందరికీ అందదు. దాన్ని గ్రహింపగలిగినవారు కొద్దిమంది అయిన సాహిత్యవేత్తలు మాత్రమే!

"నువ్వు కావాలంటే పడుకో సుజా! వంట నేను చేసేస్తాలే!"

"అబ్బే! సాయంకాలం పూట పడకేమిటి! నేనుకూడా మీకుసాయం చేస్తాలెండి. కూర నేను తరిగేస్తాలెండి!"

"సరే అయితే నువ్వు కూర తరుగుతూ వుండు. ఈ లోపు నేను మొక్కలకి నీళ్ళు పోసి వస్తాను."

అతను గబగబ పెరట్లోకి నడిచాడు. హతాశురాలయింది ఆమె.

తను కూర తరిగి పెడతానన్నది తనకి ఓపిక ఎక్కువైకాదు. మరి కాస్సేపైనా అతని సమక్షంలో వుండాలని! కాని అతనికి తన ఉనికే దుర్భరంగా వుంది.

నిశ్శబ్దంగా భోజనాలయ్యాయి. ఇద్దరూ కలిసి వంటిల్లు సర్దుకొన్నారు. శేఖర్ లావుపాటి నవల తీసుకొని పక్కమీద వాలాడు.

సుజాత ఓ పత్రిక చేతిలోకి తీసుకొంది. తిరగేస్తున్న పత్రికలో అక్షరాలు కనపడ్డంలేదు. సెకండ్లు...నిమిషాలు...గంట గడిచిపోయింది. అతను నిశ్చలంగా చదువుకొంటూనే వున్నాడు. ఎన్నిసార్లో అతను తన చికాకుల్ని మర్చిపోడానికి పుస్తకాల్ని ఆశ్రయించాడు. కాని మూడేళ్ళ తమ అనుబంధాన్ని మర్చిపోడానికూడా మూడు గంటల్లో పూర్తయ్యే ఆ పుస్తకం చాలా?

ఆమెలో సహనం నశించింది. అతని చేతుల్లోంచి పుస్తకాన్ని లాక్కొని విసిరి కొట్టింది. అతనామెవైపు చిరాగ్గా చూశాడు.

"కాస్సేపు పుస్తకం పట్టుకొనే సరికే ఎందుకలా కుళ్ళిపోతావ్ సుజాతా? ఆఫీస్ నించి అలిసిపోయి వచ్చిన దగ్గరనుంచీ అన్నీ నీ పన్లే చేస్తున్నాను కదా! ఈపాటి రెస్ట్ తీసుకోడంకూడా నీ కిష్టంలేదా?"

సుజాత పేలవంగా నవ్వింది. "హుఁ! కుళ్ళిపోడం: అంతకంటే మంచి పేరు పెట్టడం నీకు తెలియదు. గుండెల్లో పొంగి పొర్లుతున్న అనురాగాన్ని సెక్సువల్ చేష్టలద్వారా చూపిస్తే తప్ప, నీకు అర్థం కాదు. అర్ధరాత్రిదాకా చదువుకోడం నీకు రెస్టు. ఓ ఐదు నిమిషాలు నా మొహంలోకి చూడ్డం నీకు బర్డెన్!" మనస్సులోనే అనుకొంది సుజాత.

"చూడు సుజాతా! మగవాళ్ళనాక లక్ష సమస్య లుంటాయి. ఒక్కోసారి వాళ్ళని వొదిలేస్తూ వుండాలి. ఇలా విసిగిస్తూవుంటే యెలా చెప్పు." మృదువుగా అన్నాడు మళ్ళా.

మూడేళ్ళ తమ అనుబంధాన్ని మర్చిపోడానికూడా మూడు గంటల్లో పూర్తయ్యే ఆ పుస్తకం చాలా?


"వదిలేస్తూ వుండాలి! కష్టాల్లో సుఖాల్లో పాలు పంచుకోడానికి కాకపోతే వదిలేసుకోడానికా మనం పెళ్ళి చేసుకొన్నది!" ఈ మాటలు కూడా బయటకు అనలేదు సుజాత. మౌనంగా అటు తిరిగి పడుకుంది. కింద పడేసిన పుస్తకాన్ని అతను అందుకొన్నాడు.

తెల్లవారింది.

అరవై రోజుల్లో ఒక రోజు గడిచిపోయింది. మునుపు ఈ ఒక్కరోజు అఫ్త్రాల్ నెలలో ముప్ఫయ్యో వంతు. ఇప్పుడు యిరవై నాలుగ్గంటలు! యెంత తేడా! నవ్వుకొంది సుజాత!

ఇల్లు సర్దడం, వంట చేయడం, మొక్కలకి నీళ్ళు పొయ్యడం అన్నీ యెంతో శ్రద్ధగా చేస్తున్నాడు శేఖర్!

"శేఖర్! శేఖర్! నా వల్లే నీ కింత బాధ!" జాలిగా అనుకొంది సుజాత! రాత్రంతా నిద్రలేదు కాబోలు కళ్ళు యెర్రగా వున్నాయి. యాంత్రికంగా పనులన్నీ చేసుకుపోతున్నా అతని మనస్సులో రగిలే బాధ తనకి తెలుసు. కానీ ప్రతి పని డ్యూటీలాగే చెయ్యాలా!



థర్మామీటరు నోట్లో పెట్టేసి ఆ మూడు నిమిషాలు గడవడానికి పక్కగదిలోకి వెళ్ళి మరీ పేపరు తెచ్చేసుకోవాలా ! ఆ రెండు మూడు నిమిషాలైనా తన కళ్ళలోకి చూస్తూ గడపవచ్చునే! తన వేళ్ళతో ఆటలాడుకోవచ్చునే! తన జుత్తు సవరించవచ్చునే!

అంత శ్రమపడి కాఫీచేసి తీసుకువచ్చినప్పుడు అతని కప్పుని రేడియో దగ్గరికి తీసుకుపోయి రేడియో పైపేచూస్తూ తాగడానికి బదులు తనపక్కనే కూర్చొని తాగొచ్చునే!

తనేం పెద్ద పెద్ద కోరికలు కోరుకోడం లేదే?

పదిగంటలకల్లా శేఖర్ ఆఫీసెకెళ్ళిపోయాడు.

నిన్నటంత తేలిగ్గాలేదు సుజాత మనస్సు.

ఉన్నవి యాభై అరవై రోజులు.... ఈ అరవై రోజుల్లో ఒక్క క్షణం అయినా శేఖర్ సాన్నిధ్యాన్ని పోగొట్టుకోలేదు.... అతన్నుంచి దూరంగా ఉండి ఒంటరితనాన్ని భరించలేదు. దానికొక్కటేమార్గం. ఈ సమయంలో వెగటు పుడుతోంది! అయినా అనుసరించక తప్పదు!

సాయంత్రం నాలుగ్గంటల నుంచి అలంకరణ మొదలెట్టింది సుజాత. అయిదు గంటలకి పూర్తయిన తన అలంకరణ చూసుకొని నవ్వుకొంది. జరీపూలు కుట్టిన తెల్లని జపాన్ జార్జెట్ చీర, తెల్లటిజాకెట్టు మెడమీదికి జారిన ముడి ఎర్రగా ధగధగ లాడుతున్న పెద్ద బొట్టు-నుదట సిందూరం. పెదవులకి కనీ కనిపించకుండా రాసుకొన్న లిప్‌స్టిక్ పొడుగ్గా కత్తిరించిన గోళ్ళకి ఎర్రని పాలిష్ శేఖర్‌కి ఇష్టమైన అలంకరణ

మరో రెండునెలల తర్వాత ఈ శరీరానికి బదులు ఏం మిగులుతుంది? పిడికెడు బూడిదా? లేక అదికూడా గాలికి కొట్టుకుపోతుందా!

తలుపు చప్పుడవగానే ఒక్క వుదుకుతో వెళ్ళి తలుపు తీసిన సుజాతని మొదట ఆశ్చర్యంగా, తర్వాత జాలిగా చూశాడు శేఖర్.


"అలా చూడకండి సార్! దిష్టి తగుల్తుంది!" చిలిపిగా అంది సుజాత.

"పిచ్చి సుజాతా!" నెమ్మదిగా అన్నాడు శేఖర్.

"ఏమండోయ్ యివాళకూడా నేను రెస్టు తీసుకోవాలా?" గోముగా అడిగింది.

"రెస్టు అక్కర్లేదు కాని, నువ్విలా వంటింట్లో కూర్చొని కబుర్లు చెబుతూ వుండు. నేను గంటలో వంట చేసేస్తాను." గొంతులోకి కొంచెం వుత్సాహం వచ్చింది.

ఆ తర్వాత అతను వంట చేస్తుంటే వెనకనుంచి నవ్వు కళ్ళు చూసింది. మొక్కలకి నీళ్ళు పెడుతుంటే నీళ్ళ



## ఈ సంవత్సరం పుస్తకాలు

350 జపాన్ పరిశ్రమల గైడు 15/- 300 డబ్బు సంపాదించే పథకాలు 15/- టెయిలరింగ్ అండ్ కటింగ్ ఫ్యాషన్ పుస్తకంతో 16/- ఎలక్ట్రిక్ రేడియో మరియు ట్రాన్సిస్టర్ గైడు (బొమ్మలతో) 15/- కోక్ శాస్త్రం 12/- ప్రైవేటు ఫొటో ఆల్బమ్ (68 ఫొటోలు) 36/- మెడికల్ సెక్స్ గైడ్ 12/- నూతన దాంపత్య జీవితం 100 ఫొటోలతో 12/- కామసూత్రం 17-50 సెక్స్ అట్లాస్ 12-50 పోస్టేజి అదనం. సొమ్ము వాపసు హామీ.

**CHETNA BOOK DEPOST (R-1)**
**Aligarh-17, (U P)**

Sulekha

ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

**Samaj Kalyan (R.L. 78)**
(P. o) Katri Sarai (Gaya)

## వార్తలకు, వ్యాఖ్యలకు
# "ఆంధ్ర జ్యోతి"
## దిన పత్రికనే చదవండి

## సైకో - సెక్సో - థెరపి

సంతానమునకు, గర్భ నిరోధమునకు, సుఖ వ్యాధులు, బహిస్టు వ్యాధుల నివారణకు, వక్షోజ సౌందర్యం కొరకు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం, అంగం చిన్నదైనచో, నరముల బలహీనత పోగొట్టి వీర్యవృద్ధికి, వృద్ధాప్యములో యవ్వన శక్తి పొందుటకు, ధాతు పుష్టికి, ఇంకా అనేక ఆంతరంగిక సమస్యల పరిష్కారమునకు సంప్రదించండి.

డా॥ వై. వి. యస్. మోహనరావు,
10-19-28, దుర్గగుడి టర్నింగ్, బ్రాహ్మణవీధి
విజయవాడ—520 001.

Suvarna


గొట్టంతో బట్టలన్నీ తడిపేసి కిలకిలా నవ్వింది. అన్నానికి రెండు కంచాలు పెడుతుంటే వద్దని మారాంచేసి ఒకే కంచంలో తినిపించింది.

రాత్రి తొమ్మిదయ్యేసరికి అతని మోహంలోని నీలినీడలు మాయమయ్యాయి మందంగా వెలుగుతున్న నీలం రంగు బల్బు కాంతిలో అతనిచేయి ఆమెలోని అణువణువునీ మృదువుగా స్పృశిస్తున్నప్పుడు అతను "సుజా-నా సుజా పిచ్చి సుజా!" అని ఆశగా, ఆర్తిగా, ప్రేమగా, ఆరాధనగా అంటున్నప్పుడు "నన్ను ఒక్క-క్షణం విడిచి వుండకు సుజా!" అని గుండెలకు హత్తుకొంటున్నప్పుడు విరక్తిగా నవ్వుకొంది సుజాత.

"పిచ్చి శేఖర్! ఈ మాటల్లో ఒక్కటైనా నిన్న అని వుంటే నా మనస్సు యింకా ప్రశాంతంగా వుండునుకదా!" అనుకొంది.

ఒకటి, రెండు, మూడు గంటలు స్వర్గంలోలా గడిచాయి. ఆనందం శిఖరాగ్రం చేరేదాకా అతను "సుజా....సుజా నన్నొదలకు సుజా....మనిద్దరం ఒక్కటే సుజా, ఈ కౌగిట్లో యిలాగే యిద్దరం ఒక్కసారే చచ్చిపోదాం సుజా!" అంటూనే ఉన్నాడు.

నరాల మత్తు దిగిపోయింది. ఇద్దరూ నిద్రలోకి ఒరిగారు.

గంట తర్వాత తెలివొచ్చిన సుజాతకి పక్కన శేఖర్ కనపడలేదు. డ్రాయింగ్ రూమ్‌లో దీపం వెలుగుతోంది. చప్పుడు కాకుండా ఆ గదివైపు నడిచింది.

అంతే! అక్కడి దృశ్యం ఆమె మనస్సులో అప్పుడే మొలకెత్తుతున్న సంతృప్తిని పూర్తిగా నాశనం చేసింది.

టేబిల్‌మీద సగం ఖాళీ అయిన విస్కీ సీసా! చేతిలో తాగుతున్న గ్లాసు కళ్ళలో ఎట్టటి జీరలు!

అతను తాగుతున్నాడు! అందుకు కాదు తన దుఃఖం-ఎన్నిసార్లు అతను పార్టీల్లో తాగలేదు!

కాని ఇప్పుడు తాగడం వేరు! ఇది దుఃఖాన్ని మర్చిపోడానికి!

దుఃఖాన్ని పోగొట్టుకోడానికీ, దుఃఖాన్ని మర్చిపోడానికీ చాలా తేడా ఉంది! తన శరీరం తాత్కాలికంగా అతని దుఃఖాన్ని మరిపించింది. మళ్ళా గుర్తుకొచ్చిన దుఃఖాన్ని విస్కీ సీసాతో పోగొట్టుకొంటున్నాడు! అతని దృష్టిలో తనకీ ఆ విస్కీ సీసాకీ తేడాలేదు.

ఆమె పడగ్గదిలోకి పరిగెత్తింది.

పక్కమీద వాలిపోయి ఏడ్చింది.

మనస్సు మూలమూలలా వున్న దుఃఖం అంతా వెలికి వచ్చేటట్లు ఏడ్చింది. కన్నీరంతా ఇంకిపోయేటట్లు ఏడ్చింది. ఇక ఏడవలేక సొమ్మసిల్లిపోయేదాకా ఏడ్చింది.

ఆ యేడ్పుని భరించలేక గుండె ఆగిపోయేదాకా యేడిచింది.

* * *

మర్నాడు పొద్దున్న యేడుగంటలవేళ.

"సుజా! నా సుజా! ఇంత త్వరగా యెందుకు వెళ్ళిపోయావ్ సుజా! నువ్వు లేకుండా ఈ ప్రపంచంలో యెలా వుండను సుజా! మళ్ళా నా దగ్గరికి వచ్చేయి సుజా!" అంటూ చలనంలేని ఆమె శరీరంమీదపడి భోరుమని ఏడుస్తున్న శేఖర్ని చూసి ఇంకా ఆ చుట్టుపక్కలే తిరుగుతున్న ఆత్మ అంది.

"వద్దు శేఖర్! ఇంకాసేపట్లో బూడిదయ్యే ఆ శరీరంమీద నీ కన్నీటిని వృధా చెయ్యకు! ఇదిగో ఇక్కడున్నాను నేను. కాని నీకు కనపడను. ఆ శరీరంలో ఉన్నప్పుడే నీకు నేను కనపడలేదు. ఇప్పుడు శరీరంలోంచి బయటకు వచ్చేసిన తర్వాత ఎలా కనిపిస్తాను. వద్దు శేఖర్ ఏడవకు!"

కాని శేఖర్‌కి ఆ మాటలు వినపడలేదు. వినపడవు-ఎప్పటికీ వినపడవు. నిన్నటి వరకు ఆ కన్నీటికోసమే తపించిన శరీరానికి అవి లభ్యంకాలేదు. ఇప్పుడు లభ్యం అయినా ఆ శరీరానికి వాటి విలువ తెలీదు-పంచభూతాల్లో కలిసిపోయిన ఆత్మకీ తెలీదు!

## "[illegible]"

తారల తళతళల్ని చూస్తూ పరవశిస్తూ
తనువు మరిచి కన్ను మూశాను
కలల లోకం కలయతిరిగాను.
అగాధాల లోయల్లో
అంధకార నైరాశ్యంలో
శిథిల హృదయంతో కన్ను తెరిచాను
వెలుగెరుగని చీకటి వికటంగానవ్వింది.

—[illegible]

ఆనందం శిఖరాగ్రం చేరేదాకా అతను 'సుజా— సుజా— నన్నొదలకు సుజా....'అంటూనే వున్నాడు.